రుణమాఫీ ఓ బూటకం

- నేటి ధర్నాలను విజయవంతం చేయాలి
- బీఆర్ఎస్ నేత ఒంటెద్దు నరసింహారెడ్డి

మాట్లాడుతున్న నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి

హుజూర్‌నగర్, ఆగస్టు 21 : కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రూ.2లక్షల రుణమాఫీ ఓ బూటకమని నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వివిధ మండలాల ముఖ్య నాయకులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. ఆగస్టు 15న రూ.17వేల కోట్లు రుణమాఫీ చేశామని చెబుతుంటే మరోవైపు మంత్రులు కాలేదని అంటున్నారని, అసలు రుణమాఫీ గురించి వాళ్లలో వాళ్లకే క్లారిటీ లేదని మండి పడ్డారు. నీళ్లు, కరెంటు కోసం గత పదేండ్లలో ఏ ఒక్క రైతు కూడా రోడ్డు ఎక్కిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ప్రతిరోజు రైతులు రోడ్లెక్కుతున్నారని విమర్శించారు. సీఎం రేవంత్ వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ తల్లికి పాలాభిషేకం నిర్వహించి, రైతు నిరసన కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలోమాజీ జడ్పీటీసీలు కొప్పుల సైదిరెడ్డి, జగన్‌నాయక్, పార్టీ నాయకులు జక్కుల నాగేశ్వర్‌రావు, అమర్, కేఎల్ఎన్ రెడ్డి, కడియం వెంకట్‌రెడ్డి, అలీ, రాంబాబు, పరశురాం, నబీ, సత్యనారాయణరెడ్డి, పిచ్చయ్య, బసవయ్య, సురేశ్, సుందర్‌రావు పాల్గొన్నారు.

నేటి ధర్నాను విజయవంతం చేయాలి : బీఆర్ఎస్

నేరేడుచర్ల/తిరుమలగిరి/నాగారం/ నూతనకల్, ఆగస్టు 21 : షరతులు లేని రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు మండల తాసీల్దార్ కార్యాలయాల ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లాలోని అన్ని మండలాల బీఆర్ఎస్ నేతలు బుధవారం పిలుపునిచ్చారు. తాసీల్దార్ కార్యాలయాల ఎదుట 10:30 గంటలకు చేపట్టే నిరసన కార్యక్రమాలకు తరలి రావాలన్నారు. నేరేడుచర్లలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు స్థానిక పార్టీ కార్యాలయంలో మాట్లాడి కేటీఆర్ పిలుపు మేరకు నిరసనను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ అనంతు శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆధ్వర్యంలో తిరుమలగిరి మండల కేంద్రంలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని తిరుమలగిరి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, నాగారం మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, నూతనకల్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య, నేరేడుచర్లలో డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి బుధవారం వేర్వేరు ప్రకటనల్లో పిలుపునిచ్చారు. ఆయా కారక్రమాల్లో స్థానిక బీఆర్ఎస్ నేతలు, మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ దవాఖాన సీజ్

- వద్దని డిప్యూటీ డీఎంహెచ్‌ఓను అడ్డుకున్న రోగులు, స్థానికులు

డిప్యూటీ డీఎంహెచ్‌ఓ నిరంజన్ కారును అడ్డుకున్న స్థానికులు

మేళ్లచెర్వు, ఆగస్టు 21 : తన కుమారుడి మృతికి స్థానిక ఆర్ఎంపీ వైద్యుడి నిర్లక్ష్యమే కారణమంటూ మండలంలోని వెల్లటూరు గ్రామానికి చెందిన రామకోటి కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు డిప్యూటీ డీఎంహెచ్‌ఓ నిరంజన్ బుధవారం దవాఖానను తనిఖీ చేశారు. విచారణ అనంతరం అనుమతులు లేకుండా వైద్యం నిర్వహిస్తున్నారని తేలడంతో ఆస్పత్రిని సీజ్ చేశారు. ఇదిలా ఉండగా అక్కడే వైద్యం చేయించుకుంటున్న రోగులు, స్థానికులు దవాఖానను సీజ్ చేయొద్దని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కారును అడ్డుకున్నారు. ఇక్కడ ఉన్న ఒక్క ఆర్ఎంపీ దవాఖానను కూడా సీజ్ చేస్తే తాము వైద్యం కోసం ఎక్కడికి వెళ్లాలని? నిలదీశారు. ప్రభుత్వ దవాఖానకు వెళ్లాల్సిందిగా డీఎంహెచ్‌ఓ సూచించడంతో నిరసనకారులు వెంటనే పీహెచ్‌సీ వద్దకు వెళ్లగా.. అక్కడ సిబ్బంది ఎవరూ లేకపోవడంతో ఆస్పత్రి ఎదుట మళ్లీ నిరసన చేపట్టారు. పోలీసులు కలుగజేసుకొని డిప్యూటీ డీఎంహెచ్‌ఓను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు, ముగ్గురు స్టాఫ్ నర్సుల నియామకానికి డీఎంహెచ్‌ఓ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఎస్‌జీఎఫ్ క్రీడలను విజయవంతం చేయాలి

- డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్

పీఈటీలతో సమావేశంలో మాట్లాడుతున్న సలీం షరీఫ్

కోదాడ రూరల్, ఆగస్టు 21 : నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో నిర్వహించే ఎస్‌జీఎఫ్ క్రీడలను విజయవంతం చేయాలని డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. కోదాడ బాలుర పట్టణ పాఠశాలలో బుధవారం నిర్వహించిన నియోజకవర్గ పీఈటీల సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్ అంశాల్లో బాల, బాలికలకు టోర్నమెంట్‌తో పాటు సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 15 లోపు నియోజవర్గ స్థాయి పోటీలను పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఆజం బాబా, జాతీయ వాలీబాల్ మాజీ క్రీడాకారుడు చందా సుధాకర్‌రెడ్డి, క్రీడల నియోజవర్గ కన్వీనర్ కొండల్, సీతారాంరెడ్డి, పి.ప్రకాశ్ పాల్గొన్నారు.

అర్వపల్లి : సెప్టెంబర్ 3న మండల స్థాయి ప్రభుత్వ పాఠశాలల క్రీడల నిర్వహణకు మండల కేంద్రంలోని ఎమ్ఆర్సీ భవనంలో బుధవారం విద్యాధికారి బాలూనాయక్ పీఈటీలతో సమావేశం నిర్వహించారు. 14 నుంచి 17 ఏండ్ల విద్యార్థులకు జాజిరెడ్డిగూడెం ఉన్నత పాఠశాలలో క్రీడలు నిర్వహిస్తామన్నారు. క్రీడాకారులు ఉదయం 9 గంటల వరకు హాజరు కావాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ మృతి

రాములు (ఫైల్)

తిరుమలగిరి(తుంగతుర్తి), ఆగస్టు 21 : రోడ్డు ప్రమాదంలో బుధవారం మండల కేంద్రానికి చెందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన జలగం రాములు(51) సూర్యాపేట పట్టణంలో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ అక్కడే నివాసం ఉంటున్నాడు. బుధవారం మధ్యాహ్నం మిర్యాలగూడలో ఫంక్షన్‌కు హాజరు కావడానికి తన బైక్‌పై సూర్యాపేట నుంచి వెళ్తుండగా బీమారం శివారు పచ్చర్‌గడ్డ సమీపంలోకి రాగానే యూరియా లోడుతో సూర్యాపేట వైపు వెళ్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో రాములు అక్కడికక్కడే మృతి చెందాడు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడం వల్లే ప్రమాదం జరిగిందని పోలీసులు పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.విజయ్‌కుమార్ తెలిపారు. రాములుకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

హుజూర్‌నగర్ ఏరియా దవాఖానలో రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్ నందలాల్ పవార్

హుజూర్‌నగర్, ఆగస్టు 21 : పట్టణాలు, గ్రామల్లో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ఫాగింగ్, యాంటీ లార్వా స్ప్రే, శానిటేషన్ చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. హుజూర్‌నగర్ ఏరియా దవాఖాన, లింగగిరి పీహెచ్‌సీని డీఎంహెచ్‌ఓ కోటాచలంతో కలిసి బుధవారం సందర్శించి మాట్లాడారు. పీహెచ్‌సీలకు వచ్చే రోగులకు డెంగ్యూ లక్షణాలు కనిపిస్తే ర్యాపిడ్ టెస్ట్ చేయాలని సూచించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్వో ఎఫ్ఆర్ దరఖాస్తులపై అటవీ, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న సింగిల్ బెడ్రూమ్ ఇండ్లను పరిశీలించి, చిలుకూరు మండలంలోని సీతారాంపురం, నారాయణపురం గ్రామాల్లో పాఠశాలలు, గ్రామ పంచాయతీలను కలెక్టర్ సందర్శించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ నిరంజన్, ఏరియా దవాఖాన సూపరిండెంట్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ నాజియా, పీహెచ్‌సీ డాక్టర్ కల్యాణి, డీటీడీఓ శంకర్, తాసీల్దార్లు జ్యోతి, మంగ, సురేందర్‌రెడ్డి, కమలాకర్, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

చివ్వెంల : మండల కేంద్రంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లత

చివ్వెంలలో అదనపు కలెక్టర్ పర్యటన

చివ్వెంల : మండల కేంద్రంలో జిల్లా అదనపు కలెక్టర్ లత బుధవారం ఆకస్మికంగా పర్యటించారు. వీధుల్లో కలియదిరిగి ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. అనంతరం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సీహెచ్ సంతోశ్‌కుమార్, ఎంపీఓ దయాకర్, ఇరిగేషన్ ఏఈ రవికిరణ్, ఆర్ఐలు శ్రావణి, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి విక్రమ్, సిబ్బంది ఉన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో కులాంతర వివాహం

కులాంతర వివాహం జరిపిస్తున్న కేవీపీఎస్ నాయకులు

బొడ్రాయిబజార్, ఆగస్టు 21 : మోతె మండలం రాఘవాపురానికి చెందిన కొరిపెల్లి గౌతమ్, చివ్వెంల మండలం చందుపట్ల గ్రామానికి చెందిన కొడిదల నాగలక్ష్మికి కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎంవీఎన్ భవన్‌లో కులాంతర వివాహం జరిపారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, జిల్లా ఉపాధ్యక్షుడు పిండిగ నాగమణి, డీవైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు జె.నరసింహారావు, అమ్మాయి తల్లిదండ్రులు కొడిదల శ్రీను, పిచ్చమ్మ, అబ్బాయి తల్లిదండ్రులు కొరిపెల్లి నర్సయ్య, రమణ నాయకులు పాల్గొన్నారు.

మేళ్ల చెర్వు ఏఓగా పద్మ

ఏఓగా బాధ్యతలు స్వీకరిస్తున్న పద్మ

మేళ్లచెర్వు, ఆగస్టు 21 : మండల వ్యవసాయాధికారిగా జాటోతు పద్మ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడెం నుంచి ఆమె ఇక్కడికి బదిలీపై రాగా.. ఇక్కడ ఏఓగా పనిచేసిన శ్రీనివాస్‌గౌడ్ రంగారెడ్డి జిల్లా ఆమన్‌గల్‌కు బదిలీపై వెళ్లారు. నూతన ఏఓతో పాటు ఏఈఓలుగా మేళ్లచెర్వుకు వీరనాగరాజు, కందిబండకు సతీశ్‌కుమార్, రామాపురానికి నరేశ్ బాధ్యతలు స్వీకరించారు.

జడ్పీహెచ్ఎస్‌కు మంచి నీటి ట్యాంకు అందజేత

జడ్పీహెచ్ఎస్‌కు నీటి శుద్ధి యంత్రం, మంచి నీటి ట్యాంకును బహుకరిస్తున్న పూర్వ విద్యార్థులు

నేరేడుచర్ల, ఆగస్టు 21 : మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ఎస్‌లో 2004- 05 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు రూ.30వేలతో నీటి శుద్ధి యంత్రం, మంచి నీటి ట్యాంకును బుధవారం పాఠశాలకు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం బట్టు మధు, ఉపాధ్యాయులు వీరబాబు, సైదులు, రషీద్ ఖాన్, జానకిరాములు, వెంకటేశ్వర్‌రావు, మాధవి, నాగమణి, జానయ్య, శ్రీనివాస్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు బాలకృష్ణ, నరేశ్, శ్రవణ్, సురేశ్, జ్యోతి, మహేశ్వరి, జానకి, సతీశ్, సైదులు ఉన్నారు.

పీఆర్టీయూ సంఘం నూతన కమిటీ

సత్యనారాయణ రెడ్డి

సైదులు

నేరేడుచర్ల, ఆగస్టు 21 : పట్టణంలోని శ్రీచైతన్య స్కూల్ ఆవరణలో పీఆర్టీయూ సంఘం జిల్లా అధ్యక్షుడు జ్యోతుల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చింత రెడ్డి రామలింగారెడ్డి అధ్యక్షతన బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా యడవెల్లి సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు, మండల అసోసియేట్ అధ్యక్షుడు కట్టా శ్రీనివాస్‌రెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలు బడావత్ విజయ, కార్యదర్శి ధరావత్ నాగయ్య, మహిళా కార్యదర్శి ఒంటెద్దు నాగవాణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో చల్లా ప్రభాకర్ రెడ్డి, రమావత్ దీప్లానాయక్, రమేశ్, పురుషోత్తం, వేముల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలని నిరసన

పాతర్లపహాడ్ ఎక్స్ రోడ్డు వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న పాస్టర్లు

సూర్యాపేట (ఆత్మకూర్.ఎస్), ఆగస్టు 21 : కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై లైంగిక దాడి, హత్యకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బిషప్ దుర్గం ప్రభాకర్, గౌరవ సలహాదారు డాక్టర్ పి.జాన్‌మార్క్, తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇరుగు సంసోను డిమాండ్ చేశారు. మండల పరిధిలోని సూర్యాపేట-దంతాలపల్లి రహదారిపై పాతర్లపహాడ్ క్రాస్‌రోడ్ బేతస్త ప్రార్థనా మందిరం వద్ద బుధవారం రాస్తారోకో నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో గుంటూరు శాంతయ్య, మిట్టగడుపుల హాజర్య, బొక్క ఏలియరాజు, రాజబాబు, ఇంజమూరి గాబ్రియేల్, లకునాయక్, రొంపికుంట్ల స్పర్జన్‌రాజు ఉన్నారు.

నూతన ఎస్ఐగా వీరన్న

ఎస్ఐగా బాధ్యతలు చేపడుతున్న వీరన్న

మద్దిరాల, ఆగస్టు 21 : మండల నూతన ఎస్ఐగా వీరన్న బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ మధు వేరే చోటుకు బదిలీ అయ్యారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న హెచ్ఎం జ్యోత్స్న

మద్దిరాల, ఆగస్టు 21 : మండలంలోని మామిండ్ల మండవ ఎంపీపీఎస్‌లో పని చేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను హెచ్ఎం జ్యోత్స్న బుధవారం పాఠశాలలో సన్మానించారు. కార్యక్రమంలో లక్కపాక ప్రవీణ్‌కుమార్, మల్లిక, రేణుక, సైదులు, నాగజ్యోతి, శిరీష ఉన్నారు.

టీఎంజేఎఫ్ మహాసభకు తరలిన జర్నలిస్టులు

తిరుమలగిరి (నాగారం), ఆగస్టు 21 : హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో బుధవారం జరిగిన టీఎంజేఎఫ్ ప్రథమ మహాసభకు నాగారం మండల జర్నలిస్టులు బుధవారం తరలి వెళ్లారు. మండల నాయకులు దేవరకొండ నవీన్, తడకమల్ల నాగమల్లు, సుంకరి లింగయ్య, గుండ్ల తిరుపతి వెళ్లిన వారిలో ఉన్నారు.

25న జిల్లా క్రికెట్ జట్టు ఎంపిక

బొడ్రాయిబజార్, ఆగస్టు 21 : తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 16, 19, 25 విభాగాల్లో ఈ నెల 25న స్థానిక ఎస్వీ క్రికెట్ అకాడమీలో జిల్లా క్రికెట్ జట్లను ఎంపిక చేయనున్నట్లు సంఘం సెక్రటరీ కె.శ్రీకాంత్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు తమ ఆధార్‌కార్డు, పదో తరగతి మెమో, సొంత కిట్‌తో పాటు వైట్ డ్రెస్‌లో హాజరు కావాలని సూచించారు. ఎంపికైన క్రీడాకారులకు ఈ నెల 27నుంచి జరిగే రాష్ట్ర స్థాయి లీగ్ మ్యాచ్‌లో సూర్యాపేట జిల్లా తరపున పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. వివరాలకు జిల్లా కోచ్ వి.సుధాకర్‌నాయక్ 87908 03238 నంబర్‌ను సంప్రదించాలని క్రీడాకారులకు సూచించారు.

కోదాడ ఇన్‌చార్జి తాసీల్దార్‌గా సూరయ్య

కోదాడ రూరల్, ఆగస్టు 21 : పలు ఆరోపణలు ఎదుర్కొన్న కోదాడ తాసీల్దార్ సాయిగౌడ్‌పై కలెక్టర్ ఆదేశాల మేరకు బదిలీ వేటు పడింది. దీంతో డీటీ సొంపంగు సూరయ్యను ఇన్‌చార్జి తాసీల్దార్‌గా నియమిస్తూ కలెక్టర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

మెరిట్ స్కాలర్ షిప్ పరీక్షకు దరఖాస్తులు

సూర్యాపేట అర్బన్, ఆగస్టు 21 : జిల్లాలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ అర్హత కోసం నిర్వహించే పరీక్షకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు సెప్టెంబర్ 11 లోపు bse.telangana.gov.in వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నవంబర్ 24న పరీక్ష ఉంటుందని తెలిపారు.

రైతులు ఆందోళన చెందొద్దు : ఏఓ మల్లారెడ్డి

మద్దిరాల, ఆగస్టు 21 : 30 రకాల సమస్యలతో కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని మండల వ్యవసాయ అధికారి మల్లారెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రుణమాఫీ కానివారు ఆధార్ కార్డు ద్వారా స్టేటస్ తెలుసుకోవాలని కోరారు. రేషన్‌కార్డు, బ్యాంక్ అకౌంట్, ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం, అకౌంట్ స్టేట్‌మెంట్ దరఖాస్తుతో జతచేసి రైతు వేదికలో ఏఈఓలకు అందించాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ విధివిధానాల ప్రకారం మాఫీ అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.

రెండు గుర్తు తెలియని మృతదేహాలు లభ్యం

సూర్యాపేట టౌన్, ఆగస్టు 21 : జిల్లా కేంద్రంలో బుధవారం రెండు గుర్తు తెలియని మృతదేహాలు లభ్యమయ్యాయి. సూర్యాపేట ఐఎంఐ ఫంక్షన్ హాల్ ఎదురుగా సద్దుల చెరువు సమీపంలో సుమారు 60 ఏండ్ల గుర్తు తెలియని వ్యక్తి పురుగుల మందు తాగి చనిపోయినట్లు గుర్తించారు. అలాగే పట్టణంలోని ప్రభుత్వ జనరల్ దవాఖానలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. మృతదేహం ప్రస్తుతం మార్చురీలో ఉందని మృతుడి వయస్సు సుమారు 40 నుంచి 45 సంవత్సరాలు ఉంటుందని ఎవరైనా గుర్తిస్తే సూర్యాపేట 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు. వివరాలకు 87126 86005, 87126 86095నంబర్‌లను సంప్రదించాలని సూచించారు.

సిమెంట్ లారీ బోల్తా

చివ్వెంల, ఆగస్టు 21 : మండల పరిధిలోని ఉండ్రుగొండ శివారు ఎన్‌హెచ్ 65పై బుధవారం అదుపు తప్పి సిమెంట్ లారీ బోల్తా కొట్టింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కోదాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న సిమెంట్ లోడ్ లారీ(ఎపీ16టీ 5138) ఉండ్రుగొండ వద్ద అదుపు తప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లి బోల్తా కొట్టింది. ఈ ఘటనలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు.

మొరాయించిన ఆర్టీసీ బస్సు

తిరుమలగిరిలో ఆర్టీసీ బస్సును నెడుతున్న ప్రయాణికులు

తిరుమలగిరి, ఆగస్టు 21 : జనగాం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు తిరుమలగిరి చౌరస్తాలో బుధవారం ఆకస్మాత్తుగా ఆగిపోయింది. తిరిగి ఎంతకూ స్టార్ట్ కాకపోవడంతో చాలా సేపు ప్రయాణికులు బస్సులోనే వేచి ఉండాల్సి వచ్చింది. చివరికి కండక్టర్ సూచనతో కొద్ది మంది ప్రయాణికులు బస్సు దిగి నెట్టడంతో స్టార్ట్ అయ్యింది.

ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి : డీఐఈఓ

సమావేశంలో మాట్లాడుతున్న ఇంటర్ విద్యాశాఖ అధికారి భానునాయక్

కోదాడటౌన్, ఆగస్టు 21 : ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అధ్యాపకులు కృషి చేయాలని ఇంటర్ విద్యాశాఖ జిల్లా అధికారి భానునాయక్ అన్నారు. నడిగూడెం కేఎల్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా అధ్యాపకుల రిజిస్టర్, వార్షిక ప్రణాళికను పరిశీలించారు. అనంతరం డీఇఈఓను సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు జానీపాష, శ్రీధర్, కృష్ణ, మహేశ్, ఈశ్వర్, వెంకటేశ్వర్‌రావు, నాగరాజు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి: సీఐ చరమందరాజు

మఠంపల్లి : విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న సీఐ చరమందరాజు

మఠంపల్లి, ఆగస్టు 21 : యువత ఇంటర్నెట్‌ను మంచి కోసం ఉపయోగించాలని హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ కళాశాల, పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేశ్‌కుమార్, ఉపాధ్యాయులు జాకిర్, సైదయ్య, లక్ష్మణ్, నాగరాజు, ఏఎస్ఐ ఆనంద్‌నాయక్, వాణి, భారతి, పోలీస్ సిబ్బంది విజయ్‌కుమార్, వెంకన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్యాన్ని సాధించడానికి కష్టపడి చదువాలి : ఎస్ఐ రవీందర్‌నాయక్

నేరేడుచర్ల : విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాన్ని సాధించడం కోసం కష్టపడి చదువాలని ఎస్ఐ రవీందర్ నాయక్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సైదులు, సిబ్బంది ఉన్నారు.

మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత : ఎస్ఐ సైదిరెడ్డి

చింతలపాలెం : మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్ఐ సైదిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రతిభ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి వినియోగం, అనర్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వర్గీకరణపై సుప్రీం తీర్పు బాధాకరం : తలమళ్ల హసేన్

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు

బొడ్రాయిబజార్,